# ప్రపంచ పారిశ్రామిక పటంలో నెల్లూరు మీ ఘనతే!



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి, విశాఖ పార్లమెంటు సభ్యులు



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు
రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖామాత్యులు



శ్రీ శత్రుచర్ల విజయరామరాజు గారు
రాష్ట్ర అటవీ శాఖామాత్యులు



డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు
ముఖ్యమంత్రి

వనరులెన్నో వున్నా... పారిశ్రామిక ప్రగతి
కానరాని జిల్లాగా వున్న నెల్లూరు పేరును
అంతర్జాతీయంగా పేరు గాంచిన
అపాచి బూట్ల ఫ్యాక్టరీ ఏర్పాటుతో చెరిపేసిన
ప్రగతి రథ సారధి మీరు...
పది రాష్ట్రాల బడ్జెట్‌కు సరిపడా మొత్తాన్ని
రాష్ట్ర బడ్జెట్‌లో నీటి ప్రాజెక్టులకు కేటాయించిన
నిజమైన రైతు పక్షపాతి మీరు...
ఫ్యాబ్ సిటీని, అమెరికా అధ్యక్షులు బుష్‌ను
భాగ్యనగరం రప్పిస్తున్న
నిశ్శబ్ద 'ఐటి' సాధకులు మీరు...
మీ హయాంలోనే
జిల్లా పారిశ్రామిక ప్రగతి పరవళ్లు
తొక్కు తుందన్న నమ్మకం మాకుంది
సూళ్లూరుపేట నియోజకవర్గంను
అభివృద్ధి వాకిట నిలబెట్టను 25వతేది వస్తున్న
రాష్ట్ర ముఖ్యమంత్రి **డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి** గారికి
మా స్వాగత సుమాంజలి!

మీ...



**నెలవల సుబ్రహ్మణ్యం**
శాసనసభ్యులు, సూళ్లూరుపేట



**వాకాటి నారాయణరెడ్డి**
ఛైర్మన్, డిసిసిబి, నెల్లూరు

| | | |
|---|---|---|
| **కట్టా సుధాకర్‌రెడ్డి**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>నాయుడుపేట | **డి.మునుస్వామినాయుడు**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>దొరవారిసత్రం | **దువ్వూరు పుల్లారెడ్డి**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>చిట్టమూరు |
| **బైనా మల్లికార్జునరెడ్డి**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>పెళ్లకూరు | **యర్రపరెడ్డి మణిరెడ్డి**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>సూళ్లూరుపేట | **కె.ఆర్ముగం**<br>మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,<br>తడ |

## జిల్లా వార్తలు

# కాసులిస్తేనే కాగితాలు

కావలి ప్రాంతంలో మంజూరైన పక్కా గృహాలు రెవెన్యూ సిబ్బందికి కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఇళ్ల నిర్మాణం చేపట్టాలంటే గృహ నిర్మాణ శాఖకు రెవెన్యూ శాఖ ఇచ్చే పొజిషన్ సర్టిఫికేట్ ఎంతో అవసరం. మొదట ఫలానా వ్యక్తి ఫలానా స్థలంలో నివసిస్తున్నాడని గ్రామ కార్యదర్శి ఇచ్చిన గుర్తింపు

**పక్కాగృహాల్లో రెవెన్యూ లీల**

ఆధారంగా ఆర్ఐ, ఎమ్మార్వో పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేస్తారు. గ్రామ కార్యదర్శులు ఈ గుర్తింపు పత్రం ఇవ్వను 100, ఆర్ఐ, ఎమ్మార్వోల సంతకాలంటూ మరో రెండు వందల లెక్కన మొత్తం మూడు వందల రూపాయలు నొక్కేస్తున్నారు. వీరికి తోడు

కొరవ 7వ పేజీలో



జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ, వేదికపై ఎమ్మెల్యే విష్ణు, కలెక్టర్ రవిచంద్ర, జి.ప. ఛైర్మన్ చెంచలబాబు, సిఇఓ పెంచలరెడ్డి వున్నారు.

# కావలిలో ఐ.టి. దాడులు

కావలిలోని ప్రయివేటు విద్యా సంస్థల మధ్య పోటీ ఆదాయ పన్ను శాఖను దాడులకు పురికొల్పింది. కావలిలో ఈ మధ్య టెన్త్, ఇంటర్ పరీక్షలలో ప్రథమంగా నిలుస్తున్న విద్యాసంస్థలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు ఇటీవల దాడిచేసి రికార్డుల్లో చూపినట్లు గాక మరో 50 లక్షల మేర అదనపు ఆదాయం

**విద్యాసంస్థలే టార్గెట్**

వుందని నిర్ధారించి పెనాల్టీ విధించినట్లు తెలిసింది. ఈ విద్యా సంస్థపై కక్షతో మరో విద్యాసంస్థ లోగుట్టులన్నీ ఆదాయ పన్ను శాఖాధికారులకు తెలియజేయడంతో అధికారుల పని సులభమైంది. ఈ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు గతంలో టెన్త్

కొరవ 8వ పేజీలో

# వన్డే మ్యాచ్ పదవులు

రాజకీయ నాయకులకు పదవులు వన్డే క్రికెట్ మ్యాచ్‌లో జట్టు సభ్యుడి వంటివని బిజెపి జాతీయ నాయకుడు వెంకయ్య.నాయుడు చమత్కరించారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజలకు రాజకీయాలకు అతీతంగా పనులు చేస్తే శాశ్వతంగా గుర్తుండి పోతారని చెప్పారు. 19 తేది మైపాడులో 40 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించ తలపెట్టిన సునామీ రక్షిత భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి వెచ్చించే మొత్తంలో 25 లక్షలు తన ఎమ్పీ గ్రాంటు నుంచి వెంకయ్య నాయుడు ఇవ్వడంతో

కొరవ 7వ పేజీలో

# గూడు వదిలిన గూడూరు అభివృద్ధి

గూడూరు మునిసిపల్ రాజకీయాల్లో చిత్రవిచిత్రమైన మలుపులు చోటు చేసుకొంటూ పట్టణాభివృద్ధికి అవరోధంగా నిలుస్తున్నాయి. మాజీ మునిసిపల్ ఛైర్మన్ కల్పలత ఒక్కరే ఒకవైపు కౌన్సిలర్లు మరోవైపు వుండడంతో వీరిద్దరి మధ్య ఆధిపత్య పోరే తప్ప చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన యారం మంజుల ఛేర్మన్‌గా ఎన్నికయ్యారు. కాని ఆమెకు ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లకు పొడగిట్టడం లేదు. ఇప్పటి వరకు జరిగిన మునిసిపల్ సమావేశాల్లో అభివృద్ధి పనుల విషయమై చర్చించక, ఒకరినొకరు తిట్టుకోను విలువైన సమయాన్ని వృధా చేశారు. దీనిమూలంగా పట్టణంలో అభివృద్ధి పనులు కలికానికి

**రాజకీయ విభేదాలే కారణం**

కూడా కానరావడం లేదు. పాలకవర్గం ఏర్పడిన 60 రోజుల్లోపు ఎన్నుకోవాల్సిన కోఆప్షన్, మిగిలిన కమిటీల ఎన్నికలు సభ్యుల మధ్య సఖ్యత లేక జరగలేదు. తాము ఎన్నుకొన్న ప్రతినిధులు రాజకీయాలకు ప్రాముఖ్యతనిస్తూ అభివృద్ధిని పట్టించుకోక పోవడాన్ని గూడూరు ప్రజలు గర్హిస్తున్నారు.

### సిజెఎఫ్ఎస్ భూముల్లో రొయ్యల సాగు

మనుబోలు మండలం కొలనుకుదురు గ్రామంలోని 2600 ఎకరాల విస్తీర్ణంలోని సిజెఎఫ్ఎస్ భూముల్లో అక్రమ రొయ్యల సాగు కొనసాగుతుంది. 521-సి సర్వే నెంబరు భూమిలో గత కొన్నేళ్లుగా

కొరవ 8వ పేజీలో

# ధర పెరిగి తగ్గిన కిక్కు

కావలి మద్యం వ్యాపారులు, ఎక్సైజ్ శాఖ అధికారుల సలహాపై సిండికేట్‌గా ఏర్పడి ధరలు పెంచడంతో అమ్మకాలు తగ్గిపోయాయి. అయితే టార్గెట్‌కు తగ్గకుండా మద్యం కొనుగోలు చేయాలని ఎక్సైజ్ అధికారులు బ్రాందీ షాపుల యజమానులను ఒత్తిడి చేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. క్వార్టర్ బాటిల్ 39 రూపాయలకు అమ్మాల్సిన మద్యాన్ని ఎక్సైజ్ సిబ్బంది బ్రాందీషాపుల వారిని సిండికేట్ చేసి 50 రూపాయలకు విక్రయించేలా మధ్యస్థం చేశారు. కాని ఈ రేటు మద్యపాన ప్రియులకు నచ్చక మద్యాన్ని తాగడం తగ్గిం

కొరవ 8వ పేజీలో


పవిత్ర 'వెంగమాంబ జీవిత చరిత్ర' సినిమా ప్రారంభోత్సవ శుభాకాంక్షలు



మహాశక్తి, నర్రవాడ శ్రీ వెంగమాంబతల్లి
దివ్యగాథను దృశ్య శ్రవణ కావ్యంగా భక్తులందరూ
చూసి తరించాలని శ్రీ మాదాల జానకిరామ్ గారి
సంకల్పం. ఆ ఆశయ సహకార బాధ్యతను
వారు మాపై వుంచిన శుభసందర్భంలో యావన్మంది
శ్రీ వెంగమాంబ భక్తుల శుభాశీస్సులను
ఆకాంక్షిస్తూ...



శ్రీ మాదాల జానకిరామ్ గారు
మాజీ మంత్రివర్యులు

సాంకేతిక నిపుణులు
డైరెక్టర్ : శ్రీ వంకినేని; మాటలు, స్క్రీన్‌ప్లే : జె.కె.భారవి,
మ్యూజిక్ : ఇళయరాజా; కెమెరా : శంకర్,
ఆర్ట్ : భాస్కర్‌రాజు; పాటలు : వేటూరి, సిరివెన్నెల,
ఎడిటింగ్ : గౌతంరాజు; కో-డైరెక్టర్ : కుర్రా రంగారావు; స్టిల్స్ : కె.విజయకుమార్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ : జి.రజనీకాంత్, కె.రమణయ్యనాయుడు, చంద్రశేఖర్

నిర్మాతలు: శ్రీ వెంగమాంబ భక్తులు

# ప్రజాపథగామి రాజశేఖరునికి స్వాగతం!





రాజకీయ ప్రజాసేవా రంగాలలో నూతన వరవడి, ఉరవడికి శ్రీకారం చుట్టి జనం కోసం, జనంతో,
జనం మధ్యలో తన ప్రజా సేవా ప్రస్తానాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రి **డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి** గారికి
మా హృదయ పూర్వక స్వాగతం... సుస్వాగతం!!

కావలి ప్రజల దాహార్తికి 32కోట్ల సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణం మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం. ఈ శాశ్వత శ్రేయో పథకంతో జనం మదిలో రాజశేఖరుని స్థానం ఇక సుస్థిరం. అందుకే అందిస్తున్నాం కావలి ప్రజల తరపున వారికి వినయాభివందనం – కృతజ్ఞతాసుమం.



కావలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,
కార్యకర్తలు, అభిమానులు



**మాగుంట పార్వతమ్మ**
శాసనసభ్యురాలు, కావలి

**మాగుంట శ్రీనివాసులురెడ్డి**
ఎం.పి. ఒంగోలు

# రాజశేఖరునికి స్వాగతం! సుస్వాగతం!!











రైతు పక్షపాతి, అపరభగీరధుడు
26 నీటి ప్రాజెక్టుల నిర్మాణ ప్రదాత
ఉచిత విద్యుత్ దాత, ఇందిరమ్మ పథకం సృష్టికర్త
హైటెక్ సిటిని తలదన్నే ఫ్యాబ్‌సిటీ సాధకుడు
పల్లెల్లో సమస్యల పరిష్కారానికి రాజీవ్ పల్లెబాటలో భాగంగా
మొట్టమొదటిసారిగా కోవూరు నియోజకవర్గానికి విచ్చేస్తున్న
మన ప్రియతమ ముఖ్యమంత్రి **డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి** గారికి
మా హృదయ పూర్వక స్వాగత సుమాంజలి!

**వీరి చలపతిరావు**
కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పూండ్ల అచ్యుత్‌రెడ్డి**
కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సన్నపురెడ్డి వేణుగోపాలరెడ్డి**
కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పచ్చిపాల సుధాకర్‌రెడ్డి**
కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తుంగా దయాకర్‌రెడ్డి**
కాంగ్రెస్ పార్టీ నాయకులు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354. Offset Printing at Zaminryot Press, Nellore.